క్లుప్తంగా

కంటి ఆపరేషన్లకు 104 మంది ఎంపిక

నాగాయలంక: జిల్లా అంధత్వ నివారణసంస్థ, పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి సహకారం తో స్థానిక సుదర్శి మానవతా సేవాసంస్థ ఆధ్వ ర్యంలో ఆదివారం 40వ ఉచిత కంటి వైద్యశి బిరం జరిగింది. తలశిల శ్రీరాములు, ఉప్పల వెంకయ్య, కనిగంటి వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబీకుల ఆర్థిక సౌజన్యంతో స్థానిక మారుతీ విద్యానికేతన్ ప్రాంగణంలో శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 123 మందికి పరీ క్షలు చేయగా 104 మందికి ఐఓఎల్ ఆపరేషన్ లకు ఎంపిక చేసి ఉచిత శస్త్రచికిత్సలకై బస్సులో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి సంస్థ అధ్యక్షుడు రఘుశేఖర్ ద్వారా పంపించారు. డాక్టర్ దివ్యభార్గవి నేత్ర పరీక్షలు జరిపారు. అవినిగడ్డ విద్యానికేతన్ సంస్థలు, మారుతీ విద్యానికేతన్ అధినేతలు లంకమ్మప్రసాద్, మండ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి క్యాంప్ ఇన్ చార్జి నాగబాబు, కనిగంటి వెంకటనారాయణ, టి.ఎస్ రత్నకుమారి, జమీలామస్తాన్, కనిగం టి నారాయణ పాల్గొన్నారు.

కార్తికేయుని ఆలయంలో భక్తజన సందడి

మోపిదేవి: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానం భక్త జన సందోహంతో కళకళలాడింది. ఆదివారం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజనంతో ఆలయ ప్రాంగణం నిండిపో యింది. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తజనంతో కోలాహలంగా మారింది. నాగపుట్ట, నాగమల్లి వృక్షం, పొం గళశాల వద్ద భక్తులతో నిండిపోయింది. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యం లో ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్య నారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

17 నుంచి శ్రీరామ నవమి వేడుకలు

మత్రిపాలెం(నాగాయలంక): గ్రామంలోని రామాలయంలో ఈనెల 17, 19, 20 తేదీల్లో శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ ప్రతినిధులు ఆదివారం తెలి పారు. 17న నవమి పురస్కరించుకుని శ్రీసీతా రాముల కల్యాణం, 19న గ్రామస్తులకు అన్న సమారాధన, 20న సీతారాముల వసంతో త్సవం జరుగుతాయని చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై హెల్ప్‌డెస్క్

చిలకలపూడి(మచిలీపట్నం): సాధారణ ఎన్ని కల్లో విధులు నిర్వహిస్తున్న ఓపీవోలు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఈ నెల 15వ తేదీన ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉంటుందని మచి లీపట్నం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, బందరు ఆర్డీవో ఎం.వాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయంలో సాయంత్రం ఆరు గంటల వరకు డెప్యూటీ తహసీల్దార్ ఎల్.శశికుమార్, టి.అరుణ్ కుమార్ లను సంప్రదించి డ్యూటీలు పడిన సిబ్బంది పూర్తి చేసిన ఫారం-12, ఆర్డర్ కాపీ, ఓటరు కార్డు, ఆధార్‌కార్డు జత చేసి సమర్పిం చాలన్నారు. ఓపీవోగా డ్యూటీ పడిన సిబ్బంది ఈ నెల 16వ తేదీ ఉదయం 9 నుంచి సాయం త్రం 6 గంటల వరకు జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో శిక్షణా తరగతులు నిర్వహిస్తామ న్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచే స్తున్న సిబ్బంది మధ్యాహ్నం 2 నుంచి 6 గం టల వరకు శిక్షణ ఇస్తారన్నారు. విధులు కేటా యించబడ్డ సిబ్బంది తప్పక హాజరుకావాలని ఆమె సూచించారు.

స్వచ్ఛ చల్లపల్లికి రూ.లక్ష విరాళం

చల్లపల్లి: గ్రామంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ డీఆర్కే ప్రసాదుకు ఆయన తండ్రి, విశ్రాం త పీఈటీ దాసరి రామ్మోహనరావు రూ.లక్ష విరాళం అందజేశారు. ఆదివారం స్థానిక కమ్యూ నిస్టు బజారులో తన స్వగృహంలో ఆయన ఈ విరాళాన్ని డాక్టర్ డీఆర్కే ప్రసాద్-డాక్టర్ టీ పద్మావతి దంపతులకు అందజేశారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి రామ్మోహన రావు ఇప్పటి వరకు రూ.19 లక్షలకు పైగా విరా ళాన్ని అందజేసినట్లు డాక్టర్ డీఆర్కే ప్రసాద్ తెలి పారు. కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణ ఉత్సవాలు ప్రారంభం

మచిలీపట్నంటౌన్: నగరంలోని రుస్తుంబా దలో వేంచేసి ఉన్న శ్రీ భద్రాద్రి రామాలయం లో స్వామి వారి వార్షిక కల్యాణ మహోత్స వాలు ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పలు పూజా కార్యక్ర మాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. స్వామి వారిని పెండ్లి కుమా రుడిగా, అమ్మవారిని పెండ్లికుమార్తెగా చేశారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

మచిలీపట్నంటౌన్: రానున్న సార్వత్రిక ఎన్ని కల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరుతూ నగరంలోని పలు డివిజ న్‌లలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచారు. 28వ డివిజన్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, ఆ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి షేక్ మొహ మ్మద్ సాహెబ్, నాయకులు, గృహసారథులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం జగ న్మోహన్‌రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు సన్నద్ధం కావాలని కోరారు.

మార్గదర్శి అంబేడ్కర్

- ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు
- అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులు
- పాల్గొన్న నాయకులు, అభిమానులు



అవనిగడ్డ 8వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, నాయకులు



పెడనలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉప్పాల రాము, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగకుమారి తదితరులు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పేర్ని కిట్టు

అవనిగడ్డ: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబే డ్కర్ జయంతి వేడుకలు మచిలీపట్నం, పెడన, అవ నిగడ్డ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వ హించారు. అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి, స్థానిక ఎనిమి దవ వార్డు, సీతాయిలంక వద్ద అంబేడ్కర్ విగ్రహా లకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మచిలీపట్నం పార్ల మెంటరీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు తన స్వగృహం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి ద్దరూ మాట్లాడుతూ అట్టడుగుడు, పేద కుటుంబంలో జన్మించిన అంబేడ్కర్ ఎన్నో కష్ట, నష్టాలు ఎదుర్కొని ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. అంబేడ్కర్ జీవితం యువతకు ఆదర్శ నీయం కావాలన్నారు. ఇలాంటి మేధావి మన దేశం లో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. వైఎస్సార్ సీపీ రైతువిభాగం జోనల్ ఇన్‌చార్జి కడవ కొల్లు నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీ టీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీ రాజ్, పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ దిడ్ల కిరణ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నాగాయలంక: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం నాగాయలంక పార్కు సెంటర్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు దళిత, బీసీ సం ఘాలు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు తానంకి పోతురాజు, మత్స్యకారనేత లకనం నాగాం జనేయులు, మెండు లక్ష్మణరావు, దళితనేత మేడి కొండ విజయ్ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. గణపేశ్వరం ప్రధాన కూడలిలో గ్రామ కమిటీ, అంబేడ్కర్ యూత్ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పెద్దలు నివాళులర్పించారు. నాగాయలంక అంబేడ్కర్ నగర్‌లో మండలంలోని పెదపాలెం, భావదేవరప ల్లి, బర్రంకుల, టి.కొత్తపాలెం శివారు డేగలవారి పాలెం, మెరకపాలెం గ్రామాల ముఖ్యకూడళ్లలో అంబేడ్కర్ జయంతి ఘనంగా జరిపారు.

పెడన: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుక లను పట్టణం, మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పెడన ఎమ్మెల్యే అభ్య ర్థి ఉప్పాల రమేష్ (రాము) పెడనలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈయ నతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగ కుమారి, వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెడన తోటమూల సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్ర హాల కమిటీ ఎస్సీ సెల్ నేత బుర్ర మహేష్, పట్టణ ఉపాధ్యక్షుడు కోడూరి శ్రీను, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ముత్యాల మురళి, ఎస్సీ నాయ కులు గుల్లంకి మాధవ, గోవాడ బాలకృష్ణ, చుక్కా నరసింహ, కోడూరు మహంకాల్ రావు, ఎస్.ము రళిల ఆధ్వర్యంలో ఉప్పాల రాము అంబేడ్కర్ విగ్ర హానికి నివాళులర్పించారు. మాజీ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, వైస్ చైర్మన్ ఖాజా, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు, మాజీ ఎంపీపీ బొడ్డు శ్యామల, కౌన్సిలర్లు జయేష్, నాయకులు అనిల్, నాగ కుమార్, రౌతుల ప్రసాద్, నల్ల నాగలక్ష్మి, తదితరులు ఉన్నారు. మాదాసు బాబురావు, వన్నెం రెడ్డి మహంకాళరావు, ఎస్సీ, ఎస్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండ లంలోని కుమ్మరిగుంటలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాము ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ రాజులపాటి అచ్చుతరావు, వైఎస్సార్ సీపీ నాయ కులు గరికపాటి రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

శాసన మండలి చైర్మన్ నివాళి

పెడన: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పెడన పట్టణంలో అం బేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని అంబేడ్కర్ కమిటీ అధ్యక్షుడు గరికముక్కు చంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. పెడన పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి, మాజీ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్‌లతో పాటు అంబేడ్కర్ కమిటీ సభ్యులు, యువత మున్సిపల్ ఆఫీస్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళుల ర్పించారు. తదుపరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తూర్పు తెలుగుపాలెం, అంబేడ్కర్ కాలనీ, పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబే డ్కర్ కాలనీలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెడన సబ్ ఇన్‌స్పెక్టర్ సూర్య శ్రీనివాస్, ఏఎస్ఐ సు రేష్‌లు అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిం చారు. యువత, దళిత నాయకులు, బీసీ నాయ కులు అంబేడ్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. తోటమూల సెంటర్లో అంబేడ్కర్ జ యంతి సందర్భంగా ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మోషేన్ రాజు తదితరులు

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ జయంతి శుభ ఆకాంక్షలు తెలిపారు. అంబేడ్కర్ కమిటీ ప్రెసిడెం ట్, మున్సిపల్ సీనియర్ కౌన్సిలర్ గరిక ముక్కు చంద్రబాబు, అంబేడ్కర్ కమిటీ సభ్యులు జై.వెం కటకృష్ణ, నందమూరి బాలకృష్ణ, జల్దుల వీరాం జనేయులు, సత్యనారాయణ, బొడ్డు శ్రీనివాసు, బొడ్డు మామూలు, కోడూరు వాసు, అంబేడ్కర్ యువత బొడ్డు రమేష్, చాబత్తుల శ్రీను, జల్దుల నాంచారయ్య, నందమూరి పున్నమయ్య, మద్దాల రవి, రాహుల్, అంబేడ్కర్ అభిమానులు ఆశోక్, చిన్న జోజుబాబు, బట్ట దుర్గా శంకర్, నరేంద్ర, చందు, వాసు, కోడూరు భార్గవ్, నాగ రాజు, అంబేడ్కర్ అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మోపిదేవి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు కొన సాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అవని గడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మం డలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మోపిదేవి వికలాంగుల కాలనీ జాతీయ రహదారి పక్కన డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఎస్సీ కాల నీలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి అం బేడ్కర్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను వివరించారు. యువనేత సింహాద్రి వికా స్‌బాబు, గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి, మం డల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, గ్రామ పార్టీ కన్వీనర్ రాయన సత్యనారాయణ, మండల బీసీ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరావు, ఎంపీటీసీ కారుమూరి శివనాగరాజు, కామిశెట్టి సురేష్‌బాబు, లింగం జగదీష్‌కుమార్, గుర్రం ఇస్మాయిల్, గోవాడ జనార్ధనరావు, నందిగం చంద్రశేఖరరావు, అభిషేక రావు, శ్రీనివాసరావు, కొప్పుల వెంకటేశ్వరావు, కేసగాని రాంబాబు పాల్గొన్నారు.

కోనేరుసెంటర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి వాడని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్చార్జి పేర్ని కిట్టు కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయం తిని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిట్టు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్, మున్సి పల్ మాజీ చైర్మన్ షేక్ సిలార్ దాదా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గాడేల్లి డేవిడ్, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, చిటికెన నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్ నాయుడు, దళిత సంఘ నాయకులు జక్కుల ఆనందబాబు, బూరగ రామారావు, బేతపూడి రవి, థామస్, ఉచ్చుల గణేష్, పలువురు కార్పొరేటర్లు, సర్పం చులు, పార్టీ కార్యకర్తలు, అంబేడ్కర్ అభిమానులు పాల్గొన్నారు.

కోడూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుక లను ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహిం చారు. కోడూరు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో దింటి మెరక, ఎస్సీకాలనీల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వ హించారు. పార్టీ నేతలు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి వెన్నా షైనీ, కార్యదర్శి యలవర్తి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జయంతి వేడుకలు జరిపారు. జెడ్పీటీసీ సభ్యుడు యాదవరెడ్డి వెంకటసత్యన్నారాయణ, ఎంపీటీసీ బడే గంగాధరరావు, ఎస్సీసెల్ కన్వీనర్ వెన్నా ప్రసాద్, బీసీ సంఘం మండల కన్వీనర్ లంకే రవి, తదితరులు పాల్గొన్నారు. వి.కొత్తపాలెంలోని ఎస్సీ ఏరియాలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యం లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ముక్కు వెంకటేశ్వరరావు, సర్పంచి యలవ ర్తి నాంచారయ్య, రైతు సంఘం జిల్లా నేత రేపల్లె రాజయ్య పాల్గొన్నారు. ఉల్లిపాలెం, హంసలదీవి పం చాయతీల వద్ద సర్పంచులు వెన్రి పావని, కొక్కిలి గడ్డ భీక్షాలు అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిం చి, గ్రామ సభలను నిర్వహించారు. లింగారెడ్డి పాలెం, నాయుడుపేట, జయపురం, ఉల్లిపాలెం, పిట్టల్లంక ఎస్సీ ఏరియాలో అంబేడ్కర్ యూత్ ఆధ్వ ర్యంలో జయంతి వేడుకలు జరిపారు.

గూడూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడు కలు ఆదివారం గూడూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. గూడూరులో వైఎస్సార్ సీపీ ఆధ్వ ర్యంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మిఠా యిలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్యనాయుడు ఆధ్వర్యంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, మాజీ జెడ్పీ టీసీ బూరగడ్డ శ్రీకుమార్, పీఏసీఎస్ చైర్మన్‌లు కారు మంచి కామేశ్వరరావు, మురాల వెంకటప్పయ్య, ఎంపీటీసీ సభ్యులు జక్కా ధర్మారాయుడు, పిట్ల రామిరెడ్డి, సర్పంచులు గుడివాడ సుబ్రహ్మణ్యేశ్వర రావు, బొర్రా సాంబయ్య, నాయకులు పాల్గొన్నారు. మండలంలో అన్ని గ్రామల్లో అంబేడ్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని అం బేడ్కర్ విగ్రహాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, అంబే డ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

చల్లపల్లి: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాం క్షించిన అంబేడ్కర్ ఆశయాలు సాధిద్దామని అవని గడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వికాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పురిటిగడ్డ సెంటరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి, మజ్జిగ పంపిణీ చేశారు. మండలంలోని నిమ్మగడ్డ, నాదెళ్లవారిపాలెంల్లో అంబేడ్కర్ విగ్రహాలకు వికాస్ నివాళులర్పించారు.

యండకుదురు(ఘంటసాల): మండలంలోని యండ కుదురు పంచాయతీ శివారు జీలగలగండి కాలనీలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడు కలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సిం హాద్రి రమేష్ బాబు, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్ ముళ్లపూడి పట్టాభి రామారావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్‌ను ప్రత్యేకంగా గౌరవించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి విజయవాడ నడిబొడ్డులో 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి యావత్ భారతదేశంలో మన రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. వైస్ ఎంపీపీ మాడెం నాగ రాజు, వైఎస్సార్‌సీపీ నేతలు సిద్దినేని రామప్రసాద్, బూరగడ్డ సతీష్, ఆకురాతి భాస్కరరావు, గూడపాటి రమేష్, మద్దాల సుబ్రహ్మణ్యం, యర్రంశెట్టి శివాజీ, కృష్ణారావు, బండి వెంకటేశ్వరరావు, అంబేడ్కర్ యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహానుభావుడు అంబేడ్కర్

మచిలీపట్నంటౌన్: సమాజంలోని ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ బద్ధ హక్కులను కల్పించిన మహాను భావుడు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. అంబే డ్కర్ జయంతి వేడుకలను ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు కాల నీల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు ఆయా ప్రాంత కార్పొరేటర్లు, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్న దాన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. అం బేడ్కర్ సర్కిల్, పంబలగూడెంలలో ఉన్న అంబే డ్కర్ విగ్రహానికి పేర్ని కిట్టు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్‌యార్డ్ చైర్మన్ గాడెల్లి డేవిడ్ శామ్యూల్, రాష్ట్ర క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనంద్‌బాబు(జానీ), కో-ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, వైఎస్సార్ సీపీ దళిత విభాగం నాయకులు బందెల థామస్ నోబుల్, బూరగ రామారావు, దళిత జేఏజీ నాయ కులు పూలమాల వేసి నివాళులర్పించారు. పేర్ని కిట్టు నగరంలో కార్యకర్తలతో కలసి భారీ బైక్ ర్యాలీగా అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మల్కాపట్నంలోని గుప్తా సెంటర్‌లో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి నాయకులు గంధ్రపు సీనయ్య మాస్టార్, పచ్చిగళ్ల దేవానంద రావు, మేడికొండూరి మధుకర్, కొడాలి అజయ్‌కు మార్ తదితరులు నివాళులర్పించారు. 22వ డివి జన్‌లోని యానాదుల కాలనీలో అంబేడ్కర్ జయం తి ఘనంగా నిర్వహించారు. ఆ డివిజన్ కార్పొరేటర్ ఏకశిరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ డివిజన్ నాయకుడు వై.చైతన్య పాల్గొని అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 36వ డివిజన్ మగ్గాల కాలనీలో ఆ డివిజన్ కార్పొరేటర్ మాచవరపు రామ్‌ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయ కులు ఎగ్గోని గాంధీ, దార్ల చెన్నకేశవరావు, దమ్ము కేశవరావు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. 3వ డివిజన్ వలందపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. పలు ప్రాంతాల్లోని దళిత యువత డీజే సౌండ్ సిస్టమ్‌లలో అంబేడ్కర్ పాటలకు డ్యాన్స్‌లు వేస్తూ సందడి చేశారు.

కృత్తివెన్ను: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుక లను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కృత్తివె న్నులో జైభీం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. యువత అంబేడ్కర్ ఆశయాలను సాధిస్తామంటూ నినాదాలు చేశారు. బంటుమిల్లి మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ రవి కుమార్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సచివాలయం వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.

ఘంటసాల: మండలంలో ఆదివారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పెద్దగూడెంలో జైజీవన్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబే డ్కర్ చిత్రపటానికి వైఎస్సార్ సేవాదళ్ మండల అధ్యక్షుడు దిరిశం పిచ్చేశ్వరరావు, కొడాలి పోతురాజు పూలమాలలు వేసి నివాళులర్పించగా, ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ విగ్రహానికి నం దేటి శ్రీనివాసరావు, నడకుదురు గాంధీలు పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండల పరిధిలోని చిట్టూర్పు నేతగాని మాలపల్లిలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో గ్రామంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. తెలుగురావుపాలెం గ్రామ సచివాలయం లో సర్పంచ్ రాచూరి ప్రసాద్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈవో బి.అశ్వ న్‌కుమార్, మాజీ సర్పంచ్ ఎ.రవి, వార్డుమెంబర్ టి.శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈఓపీఆర్డీ గుత్తికొండ కిషోర్ అంబేడ్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా బాలు, పూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్తుశాఖ కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో లైన్‌మెన్లు, సిబ్బం ది అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. మండలంలోని 22 గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

మచిలీపట్నం బార్ అసోసియేషన్ హాలులో..

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లా కోర్టులోని మచిలీపట్నం బార్ అసోసియేషన్ హాలులో బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బూరగడ్డ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో ఒకడిగా భారత రాజ్యాంగ నిర్మా తల కమిటీ అధ్యక్షుడిగా అన్ని వర్గాల వారికి న్యాయం చేశారన్నారు. ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ఎస్ సాయిబాబు, సీనియర్ న్యాయవాది వడ్డి జితేంద్ర, శాయన సుధాకర్, తుంగల హరిబాబు, కొట్టే రఘురాం, అజ్మ తున్నీసా, సర్వా లలితకుమారి పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి అమానుషం

గూడూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రె డ్డిపై దాడి అమానుషమని మండల వైఎస్సార్ సీపీ ఖండించింది. స్థానిక పార్టీ కార్యాలయంలో మం డల అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్యనాయుడు, ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్‌రంగబాబు, మాజీ జెడ్పీ టీసీ బూరగడ్డ శ్రీకుమార్, కేడీసీసీబీ డైరెక్టర్ మోటే పల్లి రత్నారావు, పీఏసీఎస్ చైర్మన్ కారుమంచి కామేశ్వరరావులు విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పరిపాలన సాగిం చి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. జగనన్న వెళ్లిన ప్రతిచోటా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభి స్తుందన్నారు. దీనిని ఓర్వలేకే ఆయనపై భౌతిక దాడులకు ఒడిగట్టారన్నారు. ఎన్ని కుట్రలు, కుతం త్రాలు పన్నినా ప్రజల ఆశీస్సులు జగనన్నకు రక్షణగా ఉంటాయన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నిక లలో జగనన్న గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఎన్నికల కమిషన్ దాడి వ్యవహారంపై నిష్పక్షపాతం గా విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచులు గుడి వాడ సుబ్రహ్మణ్యేశ్వరరావు, బొర్రా సాంబయ్య, ఎంపిటీసీ సభ్యులు జక్కా ధర్మారాయుడు, పిట్ల రామిరెడ్డి, నాయకులు లంకా సుబ్రహ్మణ్యం, మాగంటి నాగరాజు, వేము ఆనంద్, కనపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వేట నిషేధాజ్ఞలు పాటించాలి

కోడూరు: సముద్రంలో ఈ నెల 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు చేపల వేట నిషేధాజ్ఞలు కొనసాగు తాయని, వీటిని మత్స్యకారులు తప్పనిసరిగా పాటించాలని ఎఫ్‌డీఓ వానపల్లి సత్యన్నారాయణ తెలిపారు. ఆదివారం మండలంలోని పాలకాయ తిప్ప, ఊటగుండం, ఉల్లిపాలెం, విశ్వనాథపల్లి గ్రామాల్లో వేట నిషేధాజ్ఞలపై మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు అవగాహన కల్పించారు. సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే సమయం కావడంతో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వేట నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు సత్యన్నారాయణ చెప్పారు. నాగాయ లంక, కోడూరు, అవనిగడ్డ మండలాల్లోని మత్స్య కారులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, నిషేధా జ్ఞలు పాటించకుండా వేటకు వెళ్లితే కఠిన చర్యలు తప్పవని ఎఫ్‌డీఓ హెచ్చరించారు. మత్స్యకారులు తమ వలలు, పడవలను భద్రపర్చుకోవాలన్నారు. తీర వెంట అపరచిత బోట్లు, వ్యక్తులు కనిపిస్తే వెం టనే సమాచారం ఇవ్వాలని మెరైన్ సీఐ రామోహ్మన రావు సూచించారు. ఎస్ఐ ఉజ్వల్ కుమార్, రైటర్ రెహమాన్ జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

చేపలవేట నిషేధం అమలుకు సహకరించండి

నాగాయలంక: సముద్రజలాల్లో ఆదివారం అర్ధ రాత్రి నుంచి అమలులోకి వచ్చిన మెకనైజ్డ్, మోటారు బోటులలో మత్స్యకారుల చేపలవేట 61రోజుల పాటు నిషేధం అమలునకు సహకరిం చాలని నోటీసులు జారీచేశారు. ఈమేరకు గ్రామ మత్స్య సహాయకుడు (వీఎఫ్ఏ)జగదీష్ ఆదివారం బోట్ ఓనర్లను కలసి మత్స్యశాఖ అభివృద్ధి అధికారి టి.సునీత సంతకంతో ఉన్న నోటీసులను బోటు యజమానులకు అందజేశారు. ఈ సందర్భం గా స్థానిక మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు లకనం నాగాంజనేయులు మాట్లాడుతూ నిషేధం అమలులో ప్రభుత్వ మత్స్యశాఖ అధికారులకు సం పూర్ణంగా సహకరిస్తామని చెప్పారు. సాగరమిత్ర కె.మురళీకృష్ణ, ఎంపిటిసి-2 సభ్యుడు లంకె శ్రీనివా సప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాసన తోరణం ప్రారంభం

ఘంటసాల: స్థానికంగా వేంచేసియున్న శ్రీజలధీ శ్వర స్వామి దేవాలయంలో ముఖమండపంలో శాసన తోరణాన్ని ఆదివారం ప్రారంభించారు. సు మారు 1400 ఏళ్లనాటి పాళీ బాషలో ఉన్న ఆలయ శాసనాన్ని తెలుగు భాషలో ఉంచాలని ఆలయ అభివృద్ధి కమిటీ తరుపున జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ కోరారు. స్పందించిన దాత సుబ్బారాయుడు ఆర్థిక సహకారంతో రూ.75 వేలతో జలధీశ్వర స్వామి దేవాలయ ముఖమండ పంలో శాసన తోరణం నిర్మించి ప్రారంభించారు. ఆలయ అర్చకుడు చావలి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో సుబ్బారాయుడు పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. సుబ్బారాయుడు, అతని సోదరుడు గొట్టి పాటి శ్రీకాంత్‌లను ఆలయ మర్యాదలతో దుశ్శాలు వాలు, శేషవస్త్రాలతో సత్కరించి స్వామివార్ల చిత్ర పటాలను అందించారు. ఆలయ స్వీపర్ సాం బయ్య గృహ నిర్మాణానికి సుబ్బారాయుడు ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

పెడనకు చేరిన పార్లమెంటు ఈవీఎంలు

పెడన: మచిలీపట్నం నుంచి ఆదివారం మచిలీపట ్నం పార్లమెంటుకు సంబంధించి పెడన అసెంబ్లీ నియోజకవర్గంలో వినియోగించనున్న ఈవీఎంలు పెడన మార్కెట్‌యార్డుకు చేరుకున్నాయి. నియోజ కవర్గ ఎన్నికల అధికారి పి.వెంకటరమణ పర్యవేక్ష ణలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో వీటిని కంటైనర్ లారీకి వేసిన సీలు తీయించి స్ట్రాంగ్ రూంలో పెట్టించి సీలు వేయిం చారు. ఆర్వో వెంకటరమణ మాట్లాడుతూ 280 ఈవీఎంలు, 259 కంట్రోల్‌యూనిట్లు, 259 బ్యాలెట్ యూనిట్లు వచ్చినట్లు తెలిపారు. త్వరలో పరిశీలకులు రానున్నారని, ఆయన ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎంల పనితీరును పరిశీలించడం జరుగుతుం దని పార్టీ నాయకులకు వివరించారు. అసెంబ్లీకి గులాబి రంగు బ్యాలెట్‌ను, పార్లమెంటుకు తెలుపు రంగు బ్యాలెట్‌లను వినియోగించడం జరుగుతుం దని వారి తెలియజేశారు. ఈయనతో పాటు ఏఈ ఆర్వో, పెడన తహసీల్దారు కె రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు బండారు మల్లికార్జునరావు, టీడీపీ నాయకుడు యక్కల శ్యామలయ్య, జనసేన నాయకురాలు మట్టా శివపావని, బీజేపీ పట్టణ నాయకుడు ఎం లక్ష్మీనారాయణగుప్త, ఎన్నికల డిటీ కల్పన, డీటీ కాగిత పూర్ణచంద్రరావు, వీఆర్వోలు తదితరులున్నారు.



స్ట్రాంగ్ రూంకు ఈవీఎంల తరలింపును పరిశీలిస్తున్న ఆర్వో వెంకటరమణ, పక్కన నాయకులు

టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్ సీపీలోకి..

మోపిదేవి: మోపిదేవి ఎస్సీ కాలనీలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పది కుటుం బాలు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ అంబేడ్కర్ జయంతి రోజునే పార్టీలోకి చేరడం అభినందనీయమన్నారు.

సీఎం జగనన్నపై దాడికి కలత చెంది..

పేద వర్గాలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై దాడి కలత చెంది టీడీపీని వీడుతున్నామని టీడీపీ మండల ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు కొప్పుల వెంకటేశ్వరావు తెలిపారు. టీడీపీలో నైతిక విలువలు లేవని అధికారం కోసం ఎంతకైనా బరితెగించడం బాధాకరంగా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ ఎంతో మేలు చేస్తున్న జగనన్నకు తోడుగా నిలవాలని ఎమ్మెల్యే రమే ష్‌బాబు సమక్షంలో పార్టీలో చేరినట్లు వివరించారు. టీడీపీ నుంచి కొప్పుల రాము, నందిగం కృష్ణయ్య, బండి వైకుంఠరావు, కర్రా పోతురాజు, చోడాబత్తిన రవి, రమేష్, నందిగం సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ నుంచి గోవాడ జనార్ధనరావు, వట్టికూడు సుబ్బారావు వైఎస్సార్ సీపీలో చేరారు. మండల పార్టీ కన్వీనర్ గరికి పాటి వెంకటేశ్వరావు, సర్పంచ్ నందిగం మేరీరాణి, కారుమూరి శివనాగరాజు, కోసూరు శివనాగమల్లేశ్వరావు, మద్దాల భవాని, కేసగాని రాంబాబు, చోడాబ త్తిన పూర్ణచంద్రరావు, రావి రాంప్రసాద్, మాజీ చైర్‌పర్సన్ కామిశెట్టి సురే ష్‌బాబు, గ్రామ పార్టీ కన్వీనర్ కారుమూరి తాతయ్య, గుర్రం ఇస్మాయిల్, నం దిగం అభిషేకరావు, లింగం జగదీష్‌కుమార్, నందిగం అశోక్ పాల్గొన్నారు.